https://teluguislam.net



# సమాధి దూతలు - ముంకిర్, నకీర్

## 74వ అంశం :

మృతుణ్ణి సమాధిలో పూడ్చిపెట్టిన తర్వాత అతణ్ణి ప్రశ్నించటానికి అతని దగ్గరికి ఇద్దరు దూతలు వస్తారు. వారు నల్లగా ఉంటారు. వారి కళ్ళు నీలం రంగులో ఉంటాయి. వారిని ముంకిర్, నకీర్ అని పిలుస్తారు.

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ (( اِذَا قُبِرَ الْمَيِّتُ (اَوْ قَالَ اَحَدُكُمْ ) اَتَاهُ مَلَكَانِ اَسْوَدَانِ اَزْرَقَانِ يُقَالُ لِاَحَدِهِمَا اَلْمُنْكَرُ وَ الْاٰخَرُ النَّكِيْرُ فَيَقُوْلَانِ مَا كُنْتَ تَقُوْلُ فِیْ هٰذَا الرَّجُلِ ؟)) رَوَاهُ التِّرْمِذِیُّ (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: మృతుణ్ణి ఖననం చేసినప్పుడు (లేక ఆయన "మీలో ఎవరి శవాన్నయినా అని అని ఉంటారు.) అతని దగ్గరికి ఇద్దరు దూతలు వస్తారు. వారు నల్లగా ఉంటారు. వారి కళ్ళు నీలం రంగులో ఉంటాయి. వారిలో ఒకడ్ని "ముంకిర్" అనీ రెండోవాడ్ని "నకీర్" అని పిలవటం జరుగుతుంది. వారిద్దరూ మృతుణ్ణి" నీకు ఆ వ్యక్తి (అంటే ముహమ్మద్ (సల్లం)) గురించి ఏం తెలుసు?" అని అడుగుతారు. (తిర్మిజీ - హసన్)[1]

## 75వ అంశం :

ముంకిర్ నకీర్‌ల కళ్ళు ఇత్తడి డేగిసాల్లాగా పెద్దగా పళ్ళు, ఆవు కొమ్ములంత పొడవుగా గొంతు పిడుగు గర్జనలా భయంకరంగా ఉంటాయి.

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللّٰهُ عَنْهُ قَالَ شَهِدْنَا جَنَازَةً مَعَ نَبِیِّ اللّٰهِ ﷺ فَلَمَّا فَرَغَ مِنْ دَفْنِهَا ، وَانْصَرَفَ النَّاسُ ، قَالَ نَبِیُّ اللّٰهِ ﷺ ((اِنَّهُ الْاٰنَ يَسْمَعُ خَفْقَ نِعَالِكُمْ ، اَتَاهُ مُنْكَرٌ وَ نَكِيْرٌ اَعْيُنُهُمَا مِثْلُ قُدُوْرِ النُّحَاسِ ، وَ اَنْيَابُهُمَا مِثْلُ صَيَاصِی الْبَقَرِ ، وَاَصْوَاتُهُمَا مِثْلُ الرَّعْدِ ، فَيُجْلِسَانِهِ فَيَسْاَلَانِهِ مَا كَانَ يَعْبُدُ وَمَنْ كَانَ نَبِيُّهُ ؟)) رَوَاهُ الطَّبْرَانِیُّ (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం: మేము దైవప్రవక్త (సల్లం) వెంట ఒక జనాజాలో పాల్గొన్నాం. ఖనన సంస్కారాలు జరిగి జనం ఇండ్లకు తిరిగి వెళుతున్నప్పుడు దైవప్రవక్త (సల్లం) ఇలా చెప్పారు: ఇప్పుడు (మీరు వెనక్కి తిరిగినప్పుడు) ఇతను మీ చెప్పుల శబ్దం వింటాడు. ఇతని దగ్గరికి ముంకిర్, నకీర్ దూతలు వచ్చారు. వారి కళ్ళు ఇత్తడి

---

1) అబ్‌వాబుల్ జనాయెజ్, బాబు మాజాఅ ఫీ అజాబిల్ ఖబ్రి (1/856)

https://teluguislam.net



డేగిసాల్లాగా ఉన్నాయి. పళ్లు ఆవు కొమ్ముల్లా ఉన్నాయి. వారి కంఠం పిడుగు గర్జనలా ఉంది. వారిద్దరూ ఇతన్ని కూర్చోబెట్టి తను ఎవరిని ఆరాధించేవాడో, తన ప్రవక్త ఎవరో అడుగుతారు. (తబ్రానీ - హసన్)[1]

## 76వ అంశం :

ముంకిర్ నకీర్‌లు తమ దంతాలతో నేలను తవ్వుకుంటూ మృతుని దగ్గరకు వస్తారు. వారి కంఠం గర్జించే మేఘాల పిడుగు లాగుంటుంది. వారి కళ్లల్లో కళ్ళు చెదిరేటటువంటి మెరుపు ఉంటుంది.

عَنِ الْبَرَاءِ عَنِ النَّبِيِّ ﷺ قَالَ فِيْ ذِكْرِ الْمُؤْمِنِ (( فَيُرَدُّ اِلٰى مَضْجَعِهٖ فَيَاْتِيْهِ مُنْكَرٌ وَ نَكِيْرٌ يُثِيْرَانِ الْاَرْضَ بِاَنْيَابِهِمَا وَ يَلْجُفَانِ الْاَرْضَ بِاَشْعَارِهِمَا فَيُجْلِسَانِهٖ ثُمَّ يُقَالُ لَهٗ يَا هٰذَا مَنْ رَبُّكَ ؟)) وَقَالَ فِيْ ذِكْرِ الْكَافِرِ (( فَيَاْتِيْهِ مُنْكَرٌ وَ نَكِيْرٌ يُثِيْرَانِ الْاَرْضَ بِاَنْيَابِهِمَا وَ يَلْجُفَانِ الْاَرْضَ بِشِفَاهِهِمَا ' اَصْوَاتُهُمَا كَالرَّعْدِ الْقَاصِفِ وَ اَبْصَارُهُمَا كَالْبَرْقِ الْخَاطِفِ فَيُجْلِسَانِهٖ ثُمَّ يُقَالُ لَهٗ يَا هٰذَا مَنْ رَبُّكَ ؟ )) رَوَاهُ اَحْمَدُ وَالْبَيْهَقِيُّ (حسن)

హజ్రత్ బరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) విశ్వాసి (చావు) గురించి చెబుతూ ఇలా అన్నారు: ఆ తర్వాత అతన్ని అతని స్థానం (సమాధి)లోకి పంపినప్పుడు ముంకిర్ నకీర్‌లు తమ దంతాలతో నేలను తవ్వుకొంటూ తమ రోమాలతో నేలను తొక్కుతూ అతని దగ్గరికి వస్తారు. ఆ అవిశ్వాసిని కూర్చోబెట్టి "ఓయ్! నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు.

ఆ తర్వాత అవిశ్వాసి గురించి చెబుతూ దైవప్రవక్త (సల్లం) ఇలా అన్నారు: ముంకిర్ నకీర్‌లు తమ దంతాలతో నేలను తవ్వుకుంటూ తమ పెద్ద పెద్ద పెదాలతో నేలను తొక్కుకుంటూ వస్తారు. వారి కంఠం మేఘాలు గర్జించినట్లు ఉంటుంది. వారి కళ్లల్లో కళ్లు చెదిరిపోయేటటువంటి మెరుపు ఉంటుంది. వారు అవిశ్వాసిని లేపి కూర్చోబెట్టి "ఓయ్! నీ ప్రభువు ఎవరు?" అని అడుగుతారు.

(అహ్మద్, బైహఖీ-హసన్)[2]

---

1) ముహీయుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ నాల్గో సంపుటి 5223వ హదీసు.

2) ముహీయుద్దీన్ దీబ్‌గారి అత్తర్‌గీబ్ వత్తర్‌హీబ్ గ్రంథం. నాల్గో సంపుటి 5221వ హదీసు.